11న రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

పాలస్తీనాకు మద్దతుగా ఈ నెల 11వ తేదీన కచేరిపేటలోని సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏడాది కాలంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం కారణంగా 12 వేల మంది చిన్నారులు హత్యకు గురయ్యారని, పదివేల మంది గాజా మాతృమూర్తులు ప్రాణాలు కోల్పోగా, 20వేల మంది పాలస్తీనా ప్రజలు బాంబు దాడుల్లో మరణించారని, 20 లక్షల మంది గాజా ప్రజలు నిరాశ్రయులై సొంత దేశంలో కాందిశీకులుగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతిని కోరుకునే వారందరూ పాల్గొని తమ అభిప్రాయాలను తెలియ చేయాలన్నారు.

గుంతలు పూడ్చేది ఎప్పుడు..?

- డిప్యూటీ సిఎం తాలుకాలో రోడ్లు అధ్వానం
- ప్రమాదపు అంచున ప్రయాణాలు
- కానరాని హెచ్చరిక బోర్డులు

గోతులతో బీచ్ రోడ్డు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు గుంతలమయంగా మారింది. బీచ్ రోడ్డులో ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కనీసం హెచ్చరిక బోర్డులు సైతం కానరావడం లేదు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోనే పరిస్థితి ఇలావుంటే..ఇక మిగిలిన ప్రాంతాల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

గత వైసిపి ప్రభుత్వ పాలనలో రోడ్లను పూర్తి నిర్లక్ష్యం చేసింది. ఐదేళ్ల కాలంలో కనీసం ఒక తట్టడు మట్టి పోసిన సందర్భం లేదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారిపోయాయి. ముఖ్యంగా ఉప్పాడ- కాకినాడ బీచ్ రోడ్డు పరిస్థితి మరీదారుణంగా మారిపోయింది. ఒకపక్క సముద్రపు కోత, మరోపక్క గోతులతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకుంది. ఈ నేపథ్యంలోనే కూటమి పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో రోడ్ల పరిస్థితిని ప్రధాన అజెండాగా చేసుకుని ప్రజల్లోకి వెళ్లారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం బీచ్ రోడ్డు దుస్థితిని ప్రధానంగా ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయి. వైసిపి ప్రభుత్వ నిర్వాకమే బీచ్ రోడ్డు దుస్థితికి కారణమని దుమ్మెత్తిపోశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీచ్ రోడ్డుతోపాటు, సముద్రపు కోత లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల నేపథ్యంలో ఇదే నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా ఎన్నికైన పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పదవిని దక్కించుకున్నారు. దీంతో నియోజకవర్గంలో ప్రధాన సమస్యలకు మోక్షం లభిస్తుందని నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అధికారాన్ని చేపట్టిన తొలి మాసంలో సముద్రపు కోత, జియో ట్యూబ్ ఏర్పాటుపై నిపుణులను పంపించి పరిశీలన చేయించడంతో బీచ్ రోడ్డు విషయంలో కదలిక వచ్చిందని ప్రజలు భావించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి నాలుగు నెలల సమయం పూర్తియింది. అయినా నేటికీ బీచ్ రోడ్డు దుస్థితిలో ఎటువంటి మార్పు రాకపోవడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. డిప్యూటీ సీఎం గారు బీచ్ రోడ్డు గుంతలు పూడ్చేది ఎప్పుడూ అంటూ ప్రశ్నిస్తున్నారు.

హెచ్చరిక బోర్డులు కరువు

వర్షాకాలం కావడంతో ధ్వంసమైన బీచ్ రోడ్డు చెరువులను తలపిస్తున్నాయి. పెద్ద పెద్ద గోతులు పడటంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు పలు ప్రమాదాల భారిన పడుతున్నారు. ముఖ్యంగా బీచ్ రోడ్డుపై అదిరిపేట నుంచి జిల్లా కేంద్రమైన కాకినాడ వరకు నిత్యం వందలాది వాహనాలు ప్రయాణం సాగిస్తూ ఉంటారు. విద్యార్థులతోపాటు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు సుమారు రెండు వేల మంది పైపడే బీచ్ రోడ్డు మార్గంపై కాకినాడ వెళ్తారు. అయితే సుబ్బంపేట నుంచి నేమం సమీపం వరకూ సుమారు 5 కిలోమీటర్ల మేర బీచ్ రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారుల ఇబ్బందులు వర్ణాతీతం. పగట పూట ఏదోలా గోతులను తప్పించుకుని బయటపడుతున్నా, రాత్రి సమయాల్లో ప్రయాణం ప్రాణాలను ఫణంగా పెట్టే చేయాల్సివస్తుంది. నిత్యం పర్యాటకలతో కిటకిటలాడే ఉప్పాడ సముద్ర తీరానికి వచ్చే వాహనదారులకు కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు. అలల తాకిడికి రక్షణగా వేసిన రాళ్లు ఒకపక్క రోడ్డుకు మరోపక్క గుంతలగా తయారవడంతో వాహనదారులు నాన్న అగుచాట్లు పడుతున్నారు. గత ఏడాది వాహనదారులు ప్రమాదాలకు గురై ఆసుపత్రు పాలు అవ్వడమే కాకుండా ఎనిమిది మంది ప్రాణాలు సైతం కోల్పోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పాడ తీరాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని డిప్యూటీ సీఎం హామీని పక్కన పెడితే ప్రస్తుతం ఉన్న గుంతల్ని పూడ్చితే బాగుంటుందని వాహనదారులు చలోక్తులు విసురుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బీచ్ రోడ్డు దుస్థితిపై దృష్టి సారించి కనీసం తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్

పెద్దాపురంలో సిపిఎం జిల్లా మహాసభ

-నవంబర్ 15, 16, 17 తేదీల్లో ఏర్పాట్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కాకినాడ జిల్లా మహాసభ నవంబర్ 15, 16, 17 తేదీల్లో పెద్దాపురంలో జరుగుతాయని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో గత మూడేళ్ల కాలంలో నిర్వహించిన పోరాటాలు, ప్రజా ఉద్యమాలు, సమస్యల పరిష్కారంలో సిపిఎం చేసిన కృషిని సమీక్షిస్తారన్నారు. భవిష్యత్తు పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. కాకినాడ జిల్లా పరిధిలో రెండున్నర లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న భవన నిర్మాణరంగం ఇసుక కొరతతో తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ఏలేరు పరివాహక ప్రాంతాన్ని వరదల ముంపు నుంచి రక్షించేందుకు ఏలేరు ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిధిలో సామర్లకోట, తాండవ, పిఠాపురం షుగర్ ఫ్యాక్టరీలు మూతపడినందున ఈ జిల్లాలో చెరుకు రైతులకు ప్రత్యామ్నాయం ప్రభుత్వం చూపించాలన్నారు. జీడి పిక్కలు, పట్టు పరిశ్రమ అభివృద్ధికి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం పూనుకోవాలన్నారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలం పూర్తయి నెలలు గడుస్తున్నా ఈనాటికి మత్స్యకారులకు భృతి అందించలేదన్నారు. కౌలు రైతులను ఈనాటికి పట్టించుకోలేదన్నారు. కాకినాడ వ్యవసాయ జిల్లాలో రైతులకు పంట పెట్టుబడి నిధులు మంజూరు చేయలేదన్నారు. బిజెపి జమిలి ఎన్నికల పాట పాడుతోందని, దీనివల్ల ఫెడరల్ వ్యవస్థ, ప్రాంతాల హక్కులు, ప్రాంతీయ పార్టీలు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు మాట్లాడుతూ 1991, 2014 సంవత్సరాలలో రెండుసార్లు సిపిఎం జిల్లా మహాసభలు పెద్దాపురంలో జరిగాయన్నారు. మూడవసారి పెద్దాపురంలో జిల్లా మహాసభల నిర్వహణకు ఏర్పాటు జరుగుతున్నాయన్నారు. ఈ జిల్లా మహాసభ నిర్వహణకు ప్రజలు, అభిమానులు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, శాఖా కార్యదర్శులు సిరపరపు శ్రీనివాస్, డి.క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ పాల్గొన్నారు.

రోగులకు ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలో ఉత్తరకంచి గ్రామంలో బుధవారం జీసస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని విజయ నర్సింగ్ హోం అధినేత డాక్టర్ ఎస్.విజయబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటిపై శ్రద్ధ వహించాలన్నారు. సమాజంలో రోజురోజుకీ ప్రజలు బిపి, షుగర్‌తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిపి, డయాబెటిస్ రోగులు ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలును ప్రతీ ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విజయబాబును సర్పంచ్ మంతిన శ్రీను, కూటమి నాయకులు ఇళ్ల అప్పారావు, ఉమ్మిడి వెంకట్రావు సత్కరించారు.

దాసును పరామర్శించిన పొన్నాడ

ప్రజాశక్తి - తాళ్ళరేవు రూరల్

ఇటీవల అనారోగ్యానికి గురైన వైసిపి సీనియర్ నాయకులు సంగాడి దాసును మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జడ్‌పిటిసిలు దొమ్మేటి సామ్యూల్‌సాగర్, నేల కిషోర్, సర్పంచులు పెయ్యల మంగేష్, కొపనాతి నాగరాజు, పార్టీ నాయకులు కాదా గోవింద్‌కుమార్, బొంతు మోహన్, పోతాబత్తుల నూకరాజు, కొల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాసును పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ పొన్నాడ

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎన్నికల ముందు చంద్రబాబు వాలంటీర్లకు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో వాలంటరీల జనరల్ బాడీ సమావేశం జరిగింది. వాలంటీర్లను విధుల్లోకి తీసుకో వాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో చేపట్టే ఉద్యమ కార్యాచరణను ఈ సమావేశంలో రూపొందిం చినట్లు ఈశ్వరరావు తెలిపారు. వాలంటీర్లు ఎన్.జాకబ్, కె.రాజేష్, పి.సందీప్, వి.దొర, ఎ.రవి, ఎం.అనిత, వై.నాగమణి పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సినీ రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ తనకంటూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఎన్.టి.రామారావు చిరస్మరణీయుడని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం కాలేజీ రోడ్డు గ్రంథాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేసిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. అనంతరం సరస్వతీ పూజ సందర్భంగా సంతోషిమాత ఆలయంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంద్ర శ్రీను, ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, రాయుడు చిన్న, మాజీ జడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు, టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి శిడగం శివ పాల్గొన్నారు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో శరన్నవరాత్రులు సందర్భంగా బుధవారం అమ్మవారిని సరస్వతి అలంకరించారు. ఆలయ ఇఒ సౌజన్య, దత్తు శర్మ, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

అత్యాచార కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - పిఠాపురం

మైనర్ బాలికను అత్యాచారం చేసిన వ్యక్తిని, సహకరించిన మహిళను అరెస్టు చేసినట్లు పిఠాపురం సిఐ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 7వ తేదీన పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికను ఒక ఆటో డ్రైవర్, అతను స్నేహితురాలు బలవంతంగా కిడ్నాప్ చేసి ఆటోలో మాధవపురం గ్రామ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద తీసుకెళ్లారు. అనంతరం బాలికకు బలవంతంగా మద్యం పట్టించారు. ఆటో డ్రైవర్ ఆ బాలికపై అత్యాచారం చేశాడు. ఈ కేసులో ముద్దాయిలు అయితే నగర్‌కు చెందిన దుర్గాడ లక్ష్మయ్య, అతని స్నేహితురాలు రథాలపేటకు చెందిన కొంగుపూడి సుబ్బలక్ష్మిని బుధవారం మధ్యాహ్నం గోర్స రోడ్డులోని ఓ రైస్ మిల్ సమీపంలో అరెస్టు చేశారు. వారు వినియోగించిన ఆటోను సీజ్ చేశారు. రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విచారణ చేయాలి

మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపి వంగా గీత డిమాండ్ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మైనర్ బాలికను బలవంతంగా తీసుకుపోయి అత్యాచారానికి పాల్పడడం బాధాకరమన్నారు. కూటమి పార్టీలోని ఒక పార్టీకి చెందిన వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డాడని అన్నారు. మహిళలకు, బాలికలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

సిఐకి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

నిందుతులను కఠినంగా శిక్షించాలి

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందుతులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐ శ్రీనివాస్‌ను సిపిఎం నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని, సహకరించిన మరో మహిళను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జిఎస్.భాస్కర్, ఎన్.సూర్యనారాయణ, లాజర్ పాల్గొన్నారు.

బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి

అత్యాచార బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు డిమాండ్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపి అనంతరం సిఐకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో ఇటువంటి సంఘటన జరగడం దారుణం అన్నారు. ఎటువంటి ఒత్తిళ్లకు తావు లేకుండా విచారణ జరిపి నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు.

పిహెచ్‌సి వద్ద దర్నా చేస్తున్న ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు

ఎఎన్‌ఎం వేధింపులకు నిరసనగా ధర్నా

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని గొల్లపాలెం పిహెచ్‌సి పరిధిలో సెలపాక సబ్ సెంటర్ ఆశా వర్కర్లపై ఎఎన్‌ఎం చేస్తున్న వేధింపులకు నిరసనగా ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. బుధవారం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన ధర్నాలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్ల ఈశ్వరి, చంద్రమల్ల పద్మ మాట్లాడారు. ఎఎన్‌ఎం పంపన రామకృష్ణవేణి అదే గ్రామానికి చెందిన ఆశా వర్కర్లు అనంతలక్ష్మి, విజయలక్ష్మిలపై వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. గత 4 నెలలుగా ఆశ వర్కర్లకు జీతాల బిల్లు పెట్టకుండా వేధిస్తూ ఉండడంతో తాము మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. అయినా సదరు ఎఎన్‌ఎం మెడికల్ ఆఫీసర్ అనే గౌరవం కూడా లేకుండా మాట్లాడుతుందని, అసభ్యకర పదజాలంతో మాట్లాడుతున్న ఎఎన్‌ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 4 నెలల నుంచి జీతాలు రాయకుండా నిల్ రిపోర్టును పై అధికారులు పంపిస్తూ ఆశా వర్కర్లను ప్రజల మధ్యలో అవమాన పరుస్తూ మానసికంగా వేదింపులకు గురిచేస్తుందని అన్నారు. సదరు ఎఎన్‌ఎంపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, అయినా చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి నాయకులు లంక దుర్గాదేవి, పి.వెంకటలక్ష్మి, ఎం.దుర్గాదేవి, కె.విజయసురేఖ, బి.సుశీల పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఆహార పదార్థాల తనిఖీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతాహి కార్యక్రమంలో ప్రయాణికులకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించే లక్ష్యంతో రైల్వే అధికారులు ఆహార తనిఖీలు చేపట్టారు. బుధవారం స్టేషన్‌లోని ఫుడ్ ప్లాజాలు, ఫ్రూట్ స్టాల్స్, జ్యూస్ స్టాల్స్ తనిఖీ చేసి ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ రమేష్, రైల్వే అధికారులు కల్యాణి, తేజేశ్వరరావు, కెవి.గిరి, రామకృష్ణ, చైతన్య, నాగార్జున, కేటరింగ్ సిబ్బంది, వెండర్స్, సఫాయివాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదులపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశంలో గత 15 రోజుల్లో వచ్చిన దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ టాస్క్ ఫోర్స్ సమావేశం ప్రతి శనివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్క ఫిర్యాదును పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యుత్ వైర్లు బిగింపు, ఫోల్ షిఫ్టింగ్, పౌరసరఫరాల శాఖకు సంబంధించి, ఎండోమెంట్ శాఖకు సంబంధించి, ఫిషరీస్ శాఖకు సంబంధించి, రోడ్లు భవనాల శాఖలకు సంబంధించి, పింఛన్ల మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూ రికార్డుల ఆన్‌లైన్, డ్రెయిన్, కాలువల్లో పూడిక తొలగింపు శ్మశాన వాటికలకు స్థలం మంజూరు తదితర అంశాలకు సంబంధించి ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదు గురించి సంబంధిత అధికారులకు పూర్తి అవగాహనతో సమావేశానికి హాజరుకావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ జిల్లాలోని అన్ని పంచాయతీల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, వీటిని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో సిసి డ్రెయిన్లు, సిసి రోడ్లకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదించిన పనులకు ఆమోదం మంజూరు చేయడం జరిగిందని, ఆయా పనులు అన్నింటిని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ శాఖాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



దసరా ఆఫర్లతో అదరగొడుతున్న 'సత్య'

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడలో కొత్తగా ప్రారంభించిన 'సత్య' ఎలక్ట్రానిక్స్‌లో దసరా సందర్భంగా ప్రత్యేక ఆఫర్లున్నాయని మేనేజర్ సురేష్ తెలిపారు. ఈ ఆకర్షణీయమైన ఆఫర్ల వివరాలను ఆయన వెల్లడించారు. రూ.10 వేల పైబడి వస్తువులు కొనుగోలు చేస్తే ఒక ఆకర్షణీయమైన బహుమతి, రూ.50 వేల పైబడి కొనుగోలు చేసిన వారికి గోల్డ్ కాయిన్‌ను గిఫ్ట్‌గా ఇస్తామని తెలిపారు. ఈ ఆఫర్ దసరా వరకు మాత్రమే ఉంటుందని వివరించారు. వినియోగదారాలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తమ షాపులో ఫ్రిడ్జ్‌లు, ఎసిలు, అన్ని రకాల సైజుల్లో టీవీలు, ఎల్ఇడి స్క్రీన్లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్‌లు ఇలా అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇతర షాపుల్లో ధరలను పోల్చుకుని కొనుగోలు చేసేందుకు సత్యా ఎలక్ట్రానిక్స్ షాపునకు రావాలని ఆయన కోరారు. ఇఎంఐ సౌకర్యంతో పాటు, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా కూడా ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాలు జరుపుతామని తెలిపారు. సత్య మాల్‌కు తమిళనాడులో 256 బ్రాంచ్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 40 బ్రాంచ్‌లతో నడుస్తుందన్నారు. రాబోయే రెండు నెలల్లో మరో 60 బ్రాంచ్‌లను ప్రారంభిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరల కంటే తక్కువ ధరకే తమ వద్ద అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్స్, ల్యాప్‌ట్యాప్‌లు కూడా దొరుకుతాయని తెలిపారు. తమ షాపును ఒకసారి అందరూ విజిట్ చేయాలని కోరారు.

సత్య ఎలక్ట్రానిక్స్ షాపు

సురేష్, మేనేజర్

షాపులో ఎలక్ట్రానిక్ వస్తువులు

వికలాంగులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - పెద్దాపురం

దివ్యాంగులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ శ్రీలలిత అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సంక్షేమ పథకాల అమలుతో పాటు వారికి అవసరమయ్యే ఇతర సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎంపిడిఒ శ్రీలలిత మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 271 మంది దివ్యాంగులకు 351 ఉపకరణాలు మంజూరయ్యాయన్నారు. వీటిలో పెద్దాపురం పట్టణానికి 70, పెద్దాపురం మండలానికి 118, సామర్లకోట పట్టణానికి 55, సామర్లకోట మండలానికి 18 చొప్పున బ్యాటరీతో కూడిన 3 చక్రాల వాహనాలు, ట్రై సైకిళ్లు, వినికిడి మిషన్లు, చేతి కర్రలు, వ్యాయామ పరికరాలు, వాకింగ్ స్టిక్‌లు, చంక కర్రలు ఉన్నాయని అన్నారు. ఎంఎల్ఎ చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, కొత్తిం వెంకట శ్రీనివాసరావు, ఎలిశెట్టి నాని, రంది సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకరణాల పంపిణీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

నేరాలు ఘోరాలు

రూ.2.47 లక్షల మద్యం సీజ్

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రూరల్ మండలం ఎస్.అన్నవరం పంచాయతీ గణపతి నగర్‌లో రూ.2.47 లక్షల విలువ చేసే తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, వరంగల్ ప్రాంతాల నుంచి ఆంధ్ర రాష్ట్రంలోకి మద్యాన్ని తరలించారని వచ్చిన సమాచారంతో మంగళవారం రాత్రి గణపతి నగర్‌లో ఉన్న సుర్ల గోవిందరాజు భవనంపై దాడి చేశారు. తనిఖీలు చేయగా 5,700 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని రూరల్ సిఐ జి.చెన్నకేశవరావు తెలిపారు. తుని రూరల్ కె.వి.మల్లవరం గ్రామానికి చెందిన సుర్ల గోవిందరాజు, పసకుదుల వీటికట్లి, నూకరాజు అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - పి.గన్నవరం

లంకల గన్నవరం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు. ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

భూపాలపట్నంలో రేవ్‌పార్టీ ?

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని భూపాలపట్నంలో రేవ్ పార్టీ జరిగినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు..భూపాలపట్నం నుంచి జి.యర్రంపాలెం వెళ్లే రహదారిలో పొలాల మధ్య ఒక విలాసవంతమైన అతిథి గృహం ఉంది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి దివాన్‌చెరువు గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అతని పుట్టిన రోజు సందర్భంగా తూర్పుగోదావరి నుంచి వచ్చిన అతని మిత్రులు కొందరు ఈ అతిథిగృహంలో పార్టీ చేసుకున్నారు. కొందరు యువతులు కూడా ఉన్నట్టు సమాచారం. పోలీసులు దాడి చేయడంతో చాలా మంది పారిపోగా ముగ్గురు యువకులు పోలీసులకు చిక్కినట్టు తెలిసింది. అతిథిగృహం వద్ద ఉన్న కారులో కొకైన్ ప్యాకెట్టు, గంజాయి ప్యాకెట్టు దొరికినట్టు సమాచారం. అయితే పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించడం లేదు. దాడి జరిగిందని, దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

వికలాంగులతో ఎంఎల్‌సి యనమల దివ్య, తదితరులు

ఉపకరణాల అందజేత

ప్రజాశక్తి - కోటనందూరు

కేంద్ర సామాజిక సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అలిమ్కో సంస్థ సహకారంతో బుధవారం తుని నియోజకవర్గంలో వికలాంగులకు కృత్రిమ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ యనమల దివ్య పాల్గొని మాట్లాడారు. సామాజిక, సాంస్కృతిక విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 343 దివ్యాంగులకు రూ.55.86 లక్షల విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లు, సాధారణ ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్ళు ఉపకరణాలను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ రాజా అశోక్‌బాబు, నాయకులు రవిశంకర్, యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరితో చర్చించిన తర్వాతే ఎంఎల్‌సి అభ్యర్థి ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ

కూటమి పార్టీల నేతలతో చర్చించిన తరువాతే పట్టభద్రుల నియోజక వర్గ ఎంఎల్‌సి అభ్యర్థిని ఎంపిక చేస్తామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామ కృష్ణుడు అన్నారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి గోదావరి జిల్లాలకు చెందిన పలువురు ఎంఎల్‌సిలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికలపై చర్చించామని, దీనికి ప్రతి నియోజకవర్గ ఎంఎల్‌ఎ బాధ్యత వహించి పట్టభద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గడచిన వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాల్సివుందన్నారు. ప్రజలు అర్థం చేసుకుని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. గడచిన టిడిపి హయాంలో 10.2శాతం ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త వైసిపి ప్రభుత్వ కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని అన్నారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ అరాచక వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించ లేదని, తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంఎల్‌ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, సురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గింజ నాణ్యతకు పొటాష్ అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు రూరల్

గింజ నాణ్యత కోసం పొటాష్ ఎరువును వినియోగించడం మంచిదని ఎఫ్‌బిసి డిడిఎ బివిఎస్‌సి.హరి అన్నారు. బుధవారం పెద్దాపురం మండలంలోని దివిలి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌వివి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పండించే రైతులు ఎరువులపై అవగాహన పెంచుకుని పంట దిగుబడితోపాటు పంట నాణ్యతను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. తాళ్లరేవులోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు సందేహాలకు మండల వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు గంజా సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక రౌతులపూడి సిహెచ్‌సిలో బుధవారం గర్భిణులకు వైద్యాధికారి జానకిదేవి, వైద్యులు పావని, సునీత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రౌతులపూడి గ్రామానికి చెందిన పైల నానాజీ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సాయంతో గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు.

లయన్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ప్రత్తిపాడు సిహెచ్‌సి ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ సౌమ్య అన్నారు. ప్రతి నెల 9వ తేదీన దూర ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహారాన్ని డాక్టర్ సౌమ్య అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. లయన్ క్లబ్ సభ్యులు ఇంజనీర్ మోహన్, కార్యదర్శి రెడ్డి నాయుడు, అమరేంద్ర, వెంకటరత్నం పాల్గొన్నారు.

15న కరప మండల సమావేశం

ప్రజాశక్తి - కరప

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 15న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎం.అనుపమ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన జరిగే ఈ సమావేశం 15వ తేదీ ఉదయం 10:30కు ప్రారంభం అవుతుందని, కావున ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కార్యదర్శులు, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అనుమతి లేకుంటే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - పెద్దాపురం

దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మౌనిక హెచ్చరించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాన్లు విక్రయాలు జరపకూడదన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 74/2023 in O.S. No. 455/2015

Between:
అనంతవరపు గాంధీ —డిక్రీ హోల్డర్
AND
1) నీతిపూడి దేవి, W/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 53 సం॥లు, హిందువు, డో.నెం. 46-16-7, నివేదిత విహార్ కిషోర్ దగ్గర, దానవాయిపేట, రాజమండ్రి
2) నీతిపూడి కిరణ్ అనే దుర్గ S/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 29, -do-, -do-
3) నీతిపూడి కృప D/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 29, -do-, -do-
...1, 2, 3 జడ్జిమెంట్ డెటార్స్/ డిఫెండెంట్స్

పై నెంబరు E.P. గ్రంధంలో డిక్రీ హోల్డర్ (IA 1188/2015 in O.S. 455/2015) లో నీతిపూడి శాంతి విల్సన్ గారి డెత్ బెనిఫిట్స్ Attach చేసియున్నారు. సదరు Attach అయిన అమౌంట్‌ని కోర్టుకు పంపమని పై E.P. గ్రంధము దాఖలు చేయడమైనది. సదరు పై E.P. గ్రంధంలో 3వ జడ్జిమెంట్ డెటార్ నీతిపూడి కృప అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.సూర్యమోహనరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
08-10-24 సెల్:9494008816

పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో చేపట్టిన పనులను వంద శాతం పనులు పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ అనుగుణంగా పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ ఏడాదిలో చేసే అభివృద్ధి పనుల వివరాలు, ఆయా గ్రామాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణ రావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్, డిపిఒ వి.రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మద్యం షాపుల కోసం 145 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 19 మద్యం షాపులకు సంబంధించి బుధవారం సాయంత్రానికి 145 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సిఐ దుర్గా అర్జున్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 6 షాపులకు 46 దరఖాస్తులు, మండల పరిధిలోని 5 షాపులకు 14, గండేపల్లి మండలంలో 3 షాపులకు 25, జగ్గంపేట మండలంలో 5 షాపులకు 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సమయం పొడిగించినందున 11వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 12,13 తేదీలలో దరఖాస్తులు పరిశీలిస్తారన్నారు. 14న కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు జరుగుతుందన్నారు.

మద్యాన్ని ఆదాయ వనరుగా చూడటం తగదు

ప్రజాశక్తి - పిఠాపురం

మద్యాన్ని నిషేధించాలని కోరుతున్నా కూటమి ప్రభుత్వం లెక్క చేయకుండా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుందని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ అన్నారు. బుధవారం మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహాశీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో షాపులకు టెండర్లు పిలిచిందన్నారు. మద్య నిషేధం కోసం వివిధ రూపాల్లో ఆందోళన పోరాటం చేస్తున్నామని, కానీ ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తూ షాపులను పెంచేలా టెండర్లు ప్రకటన చేసిందన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే మద్యం షాపులకు ముఖ్యకూడలిలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం, బండ విజయబాబు, మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

దొడ్ల డెయిరీ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంత పాడి రైతులు దొడ్ల డయిరీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు జిల్లా డయిరీ ప్రోక్యూర్మెంట్ హెడ్ కె.యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిరుపతి గ్రామంలో సామర్లకోట బిఎంసి ఆధ్వర్యంలో దొడ్ల డయిరీ నిర్వహించిన ఉచిత పశు మెగా వైద్య శిబిరం సర్పంచ్ మెయిళ్ళ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్ల డయిరీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పశువులకు, పాడి రైతులకు అనేక సేవలు అందిస్తున్నామన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 33/2024

Between:
Batta Shanmukha Srinivas, S/o. Satyanarayana, Hindu, aged 47 years, Danavaipeta, beside Haritha Hospital, Rajahmundry, RJCJC.
...Petitioner
AND
1) Samantha Manju Prasad, Father's name: not known, aged 50 years, Civil contractor, main road, Alamuru,
2) Tadi Nagaraju Father's name : not known, Hindu, aged 65 years, retired Paper Mill Employee, Lalitha Nagar, near Vinayaka Temple, Rajahmundry
3) Vattikuti Anantha Lakshmi C/o.Bhaskara Rao, Hindu, aged 50 years, Office Attender, Main Road, Raghudevapuram, Seethanagaram mandal,
4) Chintapalli Koteswara Rao, Father's name: not known, Hindu, aged 44 years, LIC Agent, Main Road, Alamuru
5) Chittala Nageswara Rao, Father's name : not known, Hindu, aged 63 years, Retired AP Paper Mills Employee, Sri ram nagar, Rajahmundry
6) Kolluri V Prakasam, Father's name : not known, Hindu, aged 70 years, Ramraj Shopping Mall, Main Road, Tuni
7) Ch.S.R.Prasad Sastry, Father's name : not known, Hindu, aged 58 years, Agri gold business, Aryapuram, near state bank, Rajahmundry
8) U.V.Kumar, Father's name: not known, Hindu, aged 45 years, Share market business, near Venkateswara market, behind Reliance Petrol Bunk, Rajahmundry
9) Bokka Srinivas, Father's name : not known, Hindu, aged 42years, Electrician, Mallikarjuna Nagar, Rajahmundry
10) Vakkalagadda Trimurthulu, Father's name : not known, Hindu, aged 60 years, Tejo Dharani Real Estates, Aryapuram, near Fire Station, Rajahmundry
11) Bhavidipati Krishna Kumar S/o.Suryanarayana murthy, Hindu, aged 65 years, Purohit, Aryapuram, near Sai Hospital, Rajahmundry
12) K.N.V.Satyanarayana (Nanaji) Father's name not known, Hindu, aged 49 years, gold smith, near ILTD gate, Ramakrishna Nagar, Rajahmundry
13) B.Perraju, Father's name: not known, Hindu, aged 60 years, Retd Paper Mill Employee, Sriram nagar, Rajahmundry
14) Padmanabhuni Manikyalarao, Father's name not known, Hindu, aged 44 years, Kirana Business, Main Road, Narasapuram, Korukonda Mandal
15) Biradar Avinash, Father's name : not known, Hindu, aged 34 years, Manager, Share Bazaar, Kumari Talkies Road, Rajahmundry
16) Sodisetty Trimuthulu, Father's name : not known, Hindu, aged 51 years, Junior Engineer, MDO office, Kadiyam, Kadiyam mandal
